## మహిళలను ఆర్థికంగా బలోపేతం చెయ్యడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...




2


# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం | 16 | జులై | 2024 ◆ పేజీలు : 7




- ఆ భూమి స్వాధీనం చేసుకోవడం జరిగేనా..?
- అధికారులు ఆ దిశగా ముందుకు సాగేనా.!
- భూమి కోసం ఫిర్యాదు చేస్తే యాక్షన్ షురూ
- గిరిజనేతరుడు ఆ భూమి గిరిజనుడికి అమ్మేందుకు సిద్ధం
- ముందుకు సాగని ఆ రెండు శాఖ విచారణ
- ఏళ్ల తరబడి నుంచి కాలయాపనేనా
- జిల్లా అధికారులు జర స్పందించరూ

# ఆ భూమి పై... చర్యలేవి...?

2 లో..

సాధారణంగా ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేస్తే ఆగమేఘాల మీద అధికార యంత్రాంగం ఆ భూమిని స్వాధీనం చేసుకోవడంతో పాటు సదరు కబ్జాదారుల పైన చర్యలు తీసుకోవడం మనం చూస్తుంటాం. కానీ వాటికీ భిన్నంగా ఇల్లందు మండలం లోని కొత్త పూసపల్లి గ్రామంలో ఓ సర్వే నెంబర్ లో గత కొన్ని ఏళ్లుగా అటవీ, రెవెన్యూ శాఖల పరిధిలోని భూమి ని ఓ గిరిజనేతరుడు తన కబంధ హస్తాల్లో ఉంచుకోవడం ఏమిటో అర్థం కానీ పరిస్థితి. ప్రస్తుతం ఏకంగా ఆ ప్రభుత్వ భూమిని ఓ గిరిజనుడికి అమ్మకానికి పెట్టినట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇంతలా గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వ భూమిని తన అధీనం లో ఉంచుకున్న ఆ గిరిజ నేతరుడి హస్తాల్లో ఉన్న అటవీ, రెవెన్యూ శాఖల భూమిని స్వాధీనం చేసుకోవడం సాధ్య మవుతుందా అనే ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి.

◆ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రజాజ్యోతి




# అంతా సక్రమమే... అక్రమాలేవీ జరగలేదు...

- రేషన్ షాపులను తనిఖీ చేసాం..
- అన్ని దుకాణాలు కరెక్ట్ గానే ఉన్నాయి..
- ఇకముందు కఠినంగా వ్యవహరిస్తాం..
- సివిల్ సప్లై డీటీ శివకుమార్..
- ప్రతి నెల పట్టుబడుతున్న బియ్యం ఎవరిదో..?

*మణుగూరు, జులై 15, ప్రజాజ్యోతి*

అందరూ శాఖాహారులే కానీ రొయ్యల మూట మాయమైందన్న చందంగా ఉంది పౌరసరఫరాల అధికారుల తీరు. మణుగూరు సబ్ డివిజన్ లో క్వింటాల కొద్ది బియ్యం అక్రమార్కులు తరలించుకు పోతున్నారని గత రెండు రోజులుగా ప్రజాజ్యోతి పత్రికలో కథనాలు ప్రచురితమయ్యాయి. స్పందించిన సివిల్ సప్లై డీటీ సోమవారం మణుగూరు, అశ్వాపురం మండలాల రేషన్ షాపులను తనిఖీ చేశారు. అనంతరం రేషన్ దుకాణాలలో ఎటువంటి అక్రమాలు జరగలేదని అంతా సవ్యంగానే ఉన్నాయని మీడియాకు తెలిపారు. మణుగూరులో 16 రేషన్ దుకాణాలు ఉండగా అందులో ఏడు షాపులను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. అక్కడ నుండి అశ్వాపురం వెళ్లిన ఆయన ఏ దుకాణాలను తనిఖీ చేశారో తెలియపరచలేదు. ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత మణుగూరు పట్టణంలోనే సుమారు 52 క్వింటాలు, పినపాక 15 క్వింటాలు, మే 23న అశ్వాపురం లో టాటా మ్యాజిక్ నందు 25 బస్తాల రేషన్ బియ్యాన్ని

మిగతా 2 లో...

# అంతా సక్రమమే అక్రమాలేవి జరగలేదు..



(మొదటి పేజీ తరువాయి...)

పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. అయినప్పటికీ ఎటువంటి తప్పిదాలు జరగలేదని అంతా సక్రమంగానే రేషన్ షాపుల డీలర్లు నిబంధనలలను అతిక్రమించకుండా షాపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరి మొన్నటి వరకు పట్టుపడ్డ రేషన్ బియ్యం ఎవరియో సివిల్స్ సప్లై అధికారులకే తెలియాలి.! పత్రికల్లో వార్తా కథనాలు వచ్చినప్పుడల్లా అధికారులు ఆగమేఘాల మీద తూతూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఒకవేళ కేసులు నమోదు చేసిన పెద్ద తలకాయలను వదిలేసి అమాయకులపై ప్రతాపం చూపిస్తారు అన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. తనిఖీలకు వచ్చే ముందు ముందస్తుగానే కొందరికి సమాచారం చేరవేసి నామమాత్రపు తనిఖీలు చేయడం సర్వసాధారణం అయిపోయింది. స్థానికంగా ఉండి ప్రతి నెల దుకాణాలను పర్యవేక్షిస్తే పేదల బియ్యం అక్రమార్కులు దోచుకుపోకుండా కట్టడి చేసిన వారు అవుతారు. కానీ పేదల బియ్యాన్ని దళారులు అడ్డగోలుగా దోచుకుంటున్న అధికారులు వారికి వత్తాసు పలుకుతూ అంతా సక్రమంగానే జరుగుతుందని కితాబు నివ్వడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఆ భూమిపై చర్యలేవీ..?

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 15, ప్రజాజ్యోతి**

అసలు కొత్త పూసపల్లి గ్రామంలోని అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకునేందుకు కనీసం ముందుకు వెళ్తారా అనేది అనుమానమేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. అటవీ, రెవెన్యూ శాఖల మౌనంగా ఎందుకు ఉంటున్నాయో తెలియాల్సి ఉంది. గత కొన్ని రోజుల క్రితం ఈ భూవ్యవహారంపై కొత్త పూసపల్లి గ్రామానికి చెందిన వారు ఫిర్యాదు చేయడం జరిగింది. దింతో అధికారులకు ఫిర్యాదు అందాయనే సాకుతో ఇరువురు ఇండ్లపై తనిఖీలు నిర్వహించి కలప ఉందని వచ్చామని చెప్పినట్టు సమాచారం. ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని, ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వారిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు ప్రచారం జరుగుతుంది. కొత్త పూసపల్లిలో అటవీ, రెవెన్యూ భూమిని కబ్జా చేసి దర్జాగా ఓ గిరిజనుడికి అమ్మేందుకు సిద్ధమై రేటు సైతం ఫిక్స్ అయినట్టు సమాచారం. దర్జాగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకొని అమ్మేందుకు సిద్ధమైన విషయం బహిర్గతం అయినా కానీ ఆ రెండు శాఖల అధికారులకు ఎందుకంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో, విచారణ చేయకుండా కాలయాపన ఎందుకు చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి. ఒకవేళ సదరు భూకబ్జాదారుడితో ఏమైనా లోపాయికారి ఒప్పందం జరిగిందా అనే అనుమానాలు ఆ ప్రాంత ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు చొరవ చూపి ఏళ్ల తరబడి తన స్వాధీనంలో ఉన్న కొత్త పూసపల్లి గ్రామంలోని భూమి కబ్జా విషయంపై విచారణ నిర్వహించేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# మహిళలను ఆర్థికంగా బలోపేతం చెయ్యడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 15, ప్రజాజ్యోతి:**

ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి పథకంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎంలు, మరియు మహిళా సంఘసభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సభ్యులు మరియు ఆఫీస్ బేరర్ లకు మహిళా శక్తి పథకం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా కోటీశ్వరులని చెయ్యాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపరచాలని తెలిపారు. స్వయం సహకారక సంఘాల ద్వారా పలు రకాల పరిశ్రమలను ఏర్పాటు చేసి మహిళలు అభ్యున్నతికి ఈ పథకం తోడ్పడుతుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాలు వారు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన మరియు ధైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారని తెలిపారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువుల మార్కెట్ మరియు ప్రజల అవసరమైన వస్తువులు చేయడం ద్వారా విజయం సాధించవచ్చని సూచించారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలైన పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, ఆ జోల పెంపకం, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కుట్టు మిషన్ కేంద్రాలు, మీ సేవ కేంద్రాలు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు మరియు డబ్బా వాలా కేంద్రాలు తదితర చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మహిళా సంఘంలోని గ్రూప్ సభ్యులందరూ సమన్వయంతో కృషిచేసి అభివృద్ధి సాధించాలని తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ లో ఎంత ఆదాయం వస్తుంది అనే అంచనా వేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏదైనా చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన శిక్షణ కూడా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏ పి ఎం లు వారి లక్ష్యాల కోసం మహిళా సంఘాలపై ఒత్తిడి తేవద్దని వారికి అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై ప్రోత్సహించాలని సూచించారు. రానున్న సంవత్సర కాలంలో జిల్లా లక్ష్యం వ్యవసాయం, చేపల పెంపకం, పాడి పరిశ్రమ మరియు కోల్డ్ స్టోరేజ్ ప్రయోగాత్మకమైన పద్ధతుల ద్వారా అభివృద్ధి సాధించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్ మరియు అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎం, మహిళా సంఘ సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు హెల్త్ కార్డుల అందజేత



**ఇల్లందు, జులై 15, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జరిగింది చేసిన హెల్త్ కార్డులను సోమవారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ఈ హెల్త్ కార్డు అనేది న్యాయవాది, వారి కుటుంబ సభ్యులకు రూ. 2 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ ఉంటుందని పేర్కొన్నారు. ఏదైనా అనుకోని అనారోగ్య సంఘటనలు ఎదురైనప్పుడు సంబంధిత హాస్పిటల్ నందు న్యాయవాదులు క్లైమ్ చేసుకోవచ్చన్నారు. ఏ ఒక్క న్యాయవాదికి కూడా హెల్త్ కార్డు అవసరం రాకుండా న్యాయవాదులు అందరూ మంచి ఆరోగ్యంతో ఉండాలని, న్యాయవాదులందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే మీ వద్దకు వచ్చే కక్షిదారులకు సరైన న్యాయం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, కోశాధికారి సిహెచ్ నవీన్ కుమార్, న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావు, ఎన్. మల్లికార్జునరావు రావు, ఎస్. వెంకట నర్సయ్య, దంతాల ఆనంద్, పి.బాలకృష్ణ, టి. మహేశ్వరరావు, యండి ఖాసీమ్, ఎస్. వెంకటేశ్వర్లు, ఎస్డి రబ్బాని, ఏం. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ ఆపరేటర్స్ కమిటీ ఎంపిక

**ఇల్లందు, జులై 15, ప్రజాజ్యోతి:**



ఇల్లందు కేబుల్ ఆపరేటర్స్ నూతన కమిటీని సోమవారం స్థానిక ఆల్ మైటి ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కూనకిరణ్, ప్రధాన కార్యదర్శిగా మాచర్ల వేణు, కోశాధికారిగా కనపర్తి అంజిబాబు, గౌరవ అధ్యక్షులుగా అన్న బత్తుల ఐలయ్య, గౌరవ సలహాదారులుగా మాడిశెట్టి రాములు, ఉపాధ్యక్షులుగా సునీల్ పాసి, కార్యదర్శులుగా కాసాని రాజేష్, ఆవుల మహేష్, కార్యవర్గ సభ్యులుగా ఫయాజ్, వేంపల్లి శీను, రామ్ చందర్, గోపి, మామిడి శ్రీధర్, రమేష్, హరి, వేమూరి శ్రీనులను ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, కేబుల్ ఆపరేటర్లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆపరేటర్లు రాములు, కుటుంబరావు, బాల, పలువురు కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



# ఓ యువత వేగం మానుకో.. ప్రాణం కాపాడుకో: ఎస్సై రాజేష్

**బూర్గంపాడు, జులై 15, ప్రజాజ్యోతి:**

ఎక్కువగా యువకులు ప్రమాదంలో చనిపోతున్నారు యువత ఎక్కువ వేగంతో డ్రైవింగ్ చేయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున యువత వేగం మానుకో ప్రాణం కాపాడుకో ఎస్సై రాజేష్ అని అన్నారు. నెంబర్ ప్లేట్లు ,సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు తప్పవు ఎస్సై ఈ .రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ఈ. రాజేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎవరైనా మైనర్ పిల్లలకి వాహనాలు ఇచ్చి డ్రైవింగ్ చేపిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని, 25 వేల రూపాయలు జరిమానా మరియు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. వాహనదారులు ఎవరైనా సరే ప్రతి ఒక్కరూ ఇంటిలో నుండి బయటకు వస్తున్న సందర్భంలో తప్పనిసరిగా హెల్మెట్ , అన్ని పత్రాలు తమ వెంట పట్టుకొని బయటికి రావాలని తెలిపారు రోడ్డు మీద ప్రయాణిస్తున్నప్పుడు అతివేగం ప్రమాదకరమని, నిదానమే ప్రధానమని అన్నారు. తక్కువ వేగంతో ప్రయాణం చేయాలని, ఇరువైపులా గ్రహిస్తూ వాహనాలు నడపాలని కోరినారు. ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడిన పిల్లలకు అవగాహన కల్పించి సూచనలు సలహాలు అందించి పంపించినారు మరోసారి పునరాగం కాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.



# ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోండి: జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు రూరల్, జులై 15, ప్రజాజ్యోతి:*



సింగరేణిలో పని చేస్తూ మెడికల్ ఇన్వలిడేట్ అయిన సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు చెందిన డిపెండెంట్స్ 4 గురు (1 యువతి, 3 యువకులు) అభ్యర్థులకు మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ జీఎం కార్యాలయ ప్రాంగణంలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో కారుణ్య నియామకం క్రింద సింగరేణిలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ.... సింగరేణి వంటి గొప్ప సంస్థలో ఉద్యోగం దొరకడం గొప్ప అదృష్టం. సింగరేణి ఉద్యోగి ప్రత్యక్షంగా సంస్థ అభివృద్ధికి, తన కుటుంబ పోషణకే కాక పరోక్షంగా రాష్ట్ర ప్రగతికి కూడా దోహదపడుతాడు. కాబట్టి ఎంతో నిబద్ధతగల ఉద్యోగిగా పేరు పొంది, ఉద్యోగ విరమణతో వచ్చే లక్షల రూపాయలకంటే తమ బిడ్డల భవిష్యత్తు ముఖ్యం అని భావించి మీకు ఉద్యోగ అవకాశం కలిపించిన తల్లిదండ్రుల గొప్ప మనస్సుని స్ఫూర్తిగా తీసుకొని నాగాలు లేకుండా రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలి, ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి.

మీకు ఈ గొప్ప అవకాశం కలగటానికి కారకులైన కన్నవారికి కూడా ఏ లోటూ రాకుండా చూసుకోవాలని జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎస్వీటు జీఎం శ్యామ్ సుందర్, డిజిఎం (పర్సనల్) ఎస్.రమేశ్, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్, రామేశ్వర్ రావు, గుర్తింపు సంఘం నాయకులు మేకల ఈశ్వర్, ప్రాతినిధ్య సంఘం నాయకులు షాబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ చరిత పాల్గొన్నారు.

# ప్రతి వీధిలైటు వెలగాల్సిందే

## –వర్షాకాలంలో ప్రజలు ఎవరు ఇబ్బంది పడవద్దు



*ఇల్లందు, జులై 15, ప్రజాజ్యోతి:*

వర్షాకాలం దృశ్యా మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో ప్రతి వీధిలైట్ వెలగాల్సిందేనని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సూచించారు. సోమవారం స్థానిక ఫిల్టర్ బెడ్ లో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ప్రజలు ఎవరు ఇబ్బందులు పడవద్దని కోరారు. వర్షాకాలంలో వర్షాలు పడి లైట్లలో కార్బన్ చేరి అక్కడక్కడ వీధిలైట్లు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతుంటారని పేర్కొన్నారు. నీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఆలం కలిపి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రత ధోరణి కార్యక్రమం ఎంతో కీలకం




*ఇల్లందు, జులై 15, ప్రజాజ్యోతి:*

భద్రత ధోరణి కార్యక్రమం ఎంతో కీలకమని ఇల్లందు ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు.. సోమవారం యంవిటిసి ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియాలోని వివిధ గనులు, విభాగాల వర్క్ మ్యాన్ ఇన్స్పెక్టర్స్, పిట్ సేఫ్టీ కమిటీ సభ్యుల భద్రత ధోరణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని సృష్టించడంలో భద్రత ధోరణి కార్యక్రమం ఎంతో కీలకమన్నారు. సంభవ్య ప్రమాదాలను గుర్తించడానికి, వాటికి ప్రతిస్పందించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను ఉద్యోగులకు అందించడం ద్వారా సంస్థ ప్రమాదాలను తగ్గించవచ్చని, తద్వారా ఉద్యోగులను రక్షించుటకు, ఉత్పాదకతను ప్రోత్సహించుటకు దోహద చేస్తాయన్నారు. ప్రతి ఉద్యోగి ప్రమాదాలు, రిస్క్ మేనేజిమెంట్, సేఫ్టీ ఆపరేటింగ్ సిస్టం, సంస్థ నందు అవలంబిస్తున్న నూతన టెక్నాలజీ, రెగ్యులేషన్, మైన్స్ యాక్ట్, తదితర ప్రతి విషయంలో అవగహన పెంచుకోవాలని, సింగరేణి సంస్థను ఎటువంటి ప్రమాదాలు లేని సంస్థగా తీర్చిదిద్దుటలో అందరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, యంవిటిసి మేనేజర్ మహేష్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ నాయకుడు నాగేశ్వరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పొదెం వీరయ్యను కలిసిన గద్దల రమేష్

*పాల్వంచ, జులై 15, ప్రజాజ్యోతి:*



తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా భద్రాద్రి డీసీసీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ హైదరాబాదులోని ఎమ్మెల్యే కోటర్స్ లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ.. ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా అనేక మంచి పనులు తమ ద్వారా చేపట్టాలని, వాటి వల్ల సమాజానికి ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా చూడాలని కోరారు. అడవుల్లో కోతులకు ఆహారం లేక గ్రామాలలో, రహదారుల మీదకు వస్తున్నాయిని, వాటి కోసం అడవుల్లో మామిడి, జామ, బొప్పాయి, అరటి వంటి ఇతర పండ్ల మొక్కలు పెంపకాన్ని ఒక బాధ్యతగా స్వీకరించి ఆదిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అడవుల సంరక్షణ బాధ్యత అందరి పైన ఉండేలా అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



*బూర్గంపాడు, జులై 15, ప్రజాజ్యోతి:*

స్థానిక ప్రాథమిక పాఠశాలకు అంజనాపురం బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు విద్యార్థులు, గ్రామస్తులు కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన విద్యార్థులను ఉన్నంతగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు సైతం స్వాగతం పలికిన తీరుకు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉన్నంతగా తీర్చిదిద్దడంలో తాము వెనుకడాబోమని తెలిపారు. బదిలీపై వచ్చిన వారిలో బాబురావు తెలుగు, శంకర్ గణితం, సునీత ఆంగ్లం, పద్మ తెలుగు ఉపాధ్యాయులు ఉన్నారు. ఈ కార్యాలయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తేజావత్ కిషన్ రావు, మాజీ ఉపసర్పంచ భూక్యా ఆనంద్, తేజావత్ గాంధీ, బోడా దిలీప్, బోడా అశోక్, తేజావత్ యాదవ్ గాంధీ ఉన్నారు.

# వార్డులలో సమస్యలను పరిష్కరించాలి



*ఇల్లందు, జులై 15, ప్రజాజ్యోతి:*

తమ వార్డులలో నెలకొన్న పారిశుద్యం, వీధిలైట్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ సోమవారం పలువురు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం సరిగ్గా లేకపోవడం వలన ఊరికి కాలువలు పూర్తిగా నిండి దుర్గంధం వెదజల్లుతున్నాయని పేర్కొన్నారు. దీంతో ఆ కాలువల ద్వారా దోమల సంచారం పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం కావడంతో ఆ దోమల సంచారం వల్ల టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు ఆసుపత్రులకు వెళ్ళవలసి వస్తుందన్నారు. వర్షాకాలం కంటే ముందుగా పారిశుద్ధ్య పనులు పూర్తి చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొందని తెలిపారు. తక్షణమే మిషన్ మోడ్ లో పారిశుద్ధ పనులు నిర్వహించాలని కోరారు. వర్షాకాలం వల్ల వీధిలైట్లు లేకపోవడంతో పాములు, కీటకాల సంచారం వల్ల ప్రజలు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు. నీటి సరఫరా లోపం వల్లనే ప్రజలు దురదలు, దద్దురుల వల్ల వైద్యశాలలకు వెళ్ళవలసి వస్తుందని ఆరోపించారు. వైద్యులు మాత్రం నీటి కలుషితం వలనే ఇలా దురదలు, దద్దురులు రావడం జరుగుతుందని చెబుతున్నారన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని, లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు చీమల సుజాత, సిలువేరు అనిత, సామల మాధవి, పాబోలు స్వాతి, సంద బిందు, తోట లలిత శారద, చెరుపల్లి శ్రీనివాస్, వాంకుడోత్ తార, యలమందల వీణ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మసూద్ రబ్బు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిలువేరు సత్యనారాయణ, నాయకులు సామల రవితేజ, యలమందల వాసు, పాబోలు మణికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ స్కూల్ రివైజ్డ్ పటిష్టత కొరకు శిక్షణ




*టేకులపల్లి, జులై 15, ప్రజాజ్యోతి:*

నూతన విద్యావిధానంలో భాగంగా సీడీపీవో కె.ఎం. తార ఆధ్వర్యంలో మండలంలో వివిధ పాఠశాలలో ప్రీ స్కూల్ రివైజ్డ్ పటిష్టత కొరకు ట్రైనింగ్ నిర్వహించారు. సోమవారం టేకులపల్లి మండలంలో సులానగర్ హైస్కూల్, దాసుతండా స్కూల్ లో మాస్టర్ ట్రైనర్స్ రమాదేవి, నాగమణి ల ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ రివైజ్డ్ పటిష్టత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కు మండలం నుంచి 30 మంది అంగన్వాడి టీచర్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు సక్కుబాయి, యశోదమ్మ, లక్ష్మి , నిర్మల, విజయకుమారి, అనురాధ, కలిదిభేగం, స్వరాజ్యలక్ష్మి , బిసి. నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ఆర్టీసీ బస్ ఢీ.. ఆటో డ్రైవర్ మృతి

*బూర్గంపాడు, జులై 15, ప్రజాజ్యోతి*



ఆర్టీసీ బస్సు ఆటోని ఢీకొనడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బూర్గం పహాడ్ మండల పరిధిలోని పాత గోమ్మూరు ఇసుక ర్యాంపు సమీపంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై రాజేష్ తెలిపిన వివరాలు ప్రకారం భద్రాచలం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బూర్గంపాడు మీదుగా భద్రాచలం వెళ్తున్న క్రమంలో భద్రాచలం నుంచి ఆటో డ్రైవర్ శ్రీనివాసరావు (34) బూర్గం పహాడ్ మీదుగా అల్లూరి జిల్లా , కుక్కునూరు మండలం సీతారామ నగరం గ్రామానికి వెళుతున్న ఆటోని పాత గోమ్మూరు ర్యాంపు సమీపంలో ఢీకొనడంతో ఆటో డ్రైవర్ ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఆటోలో ఇరుక్కున్న మృతుని బయటికి తీసి మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు మృతుడు చేపల వ్యాపారి కాగా మృతిని భార్య రత్నకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు


# ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్టీయును ఆదరించండి



**బూర్గంపాడు, జూలై 15, ప్రజాజ్యోతి**

ఐటీసీ పిఎస్పీడీ భద్రాచలం యూనిట్ లో త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ అనుబంధ యూనియన్ భారత ట్రేడ్ యూనియన్ ను గెలిపించాలని.. బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కోరారు..ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు,బీ ఆర్ టీ యూ రాష్ట్ర అధ్యక్షులు జీ రాంబాబు ఆధ్వర్యంలో హైద్రాబాద్ లో నంది హిల్స్ లో వారి స్వగృహం నందు జరిగిన ముఖ్య కార్యవర్గ సభ్యుల సన్నాహక సమావేశం జరిగింది. రాబోయే ఎన్నికల్లో ఐటీసీ లో జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీ ఆర్ టీ యూ ను ఆదరించాలని కోరారు.అలాగే ఐటీసీ లో ఉన్నటువంటి కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యంతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు.కార్మికుల పట్ల విశ్వాసం, విదేయుత కలిగి ఉండాలనివారి సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని కోరారు.రానున్న రోజుల్లో ఐటీసీ లో బీ ఆర్ టీ యూ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో ఐటీసీ పి ఎస్ పీ డి, బీఆర్టీయూ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి, ఐడియల్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ మహ్మద్ సాబీర్ పాషా తో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి



**ఇల్లందు, జులై 15, ప్రజాజ్యోతి:**

మండలంలో మొక్కజొన్న పంట విస్తీర్ణం ఎక్కువ పెరగడం వలన యూరియా కొరత రాకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఇల్లందు ఎమ్మెల్యే, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఇల్లందు జెడిఏలకు సోమవారం మండల ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేసన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. జెసీ, ఎమ్మెల్యే, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, ఇల్లందు జెడిఏలు సానుకూలంగా స్పందించి యూరియా కొరత లేకుండా చూస్తామని, ఈ విషయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొద్దుటూరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సందిరి రమేష్, చెన్నూరి శ్రీనివాసు, పుప్పాల ఉపేందర్, కార్యవర్గ సభ్యుడు భూక్య తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుడు ముందస్తు అరెస్ట్



**పాల్వంచ, జూలై 15, ప్రజాజ్యోతి:**

డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని బి ఆర్ ఎస్ వి విద్యార్థి విభాగం పిలుపునిచ్చిన నేపథ్యంలో పాల్వంచ బి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్ ను సోమవారం పాల్వంచ పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ.. డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

## ప్రధాన రహదారులపై పశువులు ఎవరివి?



**చర్ల, జులై 15, ప్రజా జ్యోతి:**

చర్ల మండలం కేంద్రంలో ప్రధాన రహదారులపై వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్న పశువులు. రహదారపై గుంపులు, గుంపులు గా ఉన్న పశువుల వల్ల వాహనదారులు యాక్సిడెంట్ అయినా సందర్భాలు ఉన్నాయి. పశువుల నిర్లక్ష్యంగా వదిలేసిన, పశువుల యజమాన్యులకు అనేకసార్లు అధికారులు రోడ్లపై పశువులను కట్టివేయెద్దు, రోడ్లపై వదలొద్దు అని ఎన్నో మార్లు మొరపెట్టుకున్న నిర్లక్ష్యంగా వహిస్తున్న పశువుల యజమాన్యాలు. చర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారిపై పాదచారులకు, వాహనదారులకు, పలుమార్లు పశువులు కుమ్ములాటల వలన వారికి దెబ్బలు కలిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అధికారులను నిర్లక్ష్యమా! మమ్మల్ని ఎవరు ఏమనరు, ఏమి చేయరు అని ఒక ధైర్యంమా! పశువుల యాజమాన్యాలు చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా ఎందరో వాహనదారులకు , పాదచారులకు, మండల కేంద్రంలో రోడ్డుపైకి రావాలంటే,ఇబ్బందిగా మారింది. నిత్యం సరుకుల కు , అవసరాల కోసం వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న, రోడ్లపై ఉన్న పశువులను బందెలదొడ్డిలో పెట్టాలని, లేదా గోశాలకు తరలించాలి. పశువులను రోడ్లపై వదిలేసి, స్థానిక ప్రజలును ఇబ్బందులకు గురిచేస్తున్న, పశువుల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని , స్థానిక ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో తనిఖీలు

**పాల్వంచ, జూలై 15, ప్రజాజ్యోతి:**

పాల్వంచ పట్టణంలోని పలు దుకాణాలలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తే 100కు డయల్ చేయాలని, యువత గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, గంజాయి విక్రయించిన, సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ పోలీసులు హెచ్చరించారు.



## గుంతలు పడిన రహదారిని బాగు చేయండి ..

### నిర్లక్ష్యం వీడి నిధులు కేటాయించండి ..

### సిపిఎం పార్టీ మండల కమిటీ ..



**చర్ల, జూలై 15, ప్రజా జ్యోతి:**

చర్ల మండల మేజర్ పంచాయతీ పరిధిలో బస్ స్టాప్ సెంటర్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎంపీడీవో కార్యాలయం వెళ్లే రహదారి ఆర్ అండ్ బి రోడ్డును నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు ఇప్పటికైనా మేల్కొని గుంతల మయమైన ,చినుకు పడితే బురద, అత్యంత భయంకరంగా ఉన్న రహదారిలో ఆటోలు ,మోటార్ బైకులు నడిపేందుకు తీవ్ర అసౌకర్యంగా ఉన్న రోడ్డుకి నిధులు కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు డిమాండ్ చేశారు. తక్షణమే రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుంతలపడి నీరు చేరిన బురదమయమైన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. మేజర్ గ్రామపంచాయతీ నిధుల నుండి గాని, మండల అభివృద్ధి శాఖ నిధులనుండి తక్షణమే నిధులు కేటాయించి , చిన్న, చిన్న సమస్యను పరిష్కరించవలసిందిగా, పేర్కొన్నారు. చిన్న ,చిన్న గుంతలను పూడ్చడానికి మేజర్ పంచాయతీ నిధులు, మండల పరిషత్ నిధులు కేటాయించకపోవడం చాలా బాధాకరమైన విషయమని తెలిపారు. ఈ రహదారికి త్వరగా నిధులు కేటాయించి పనులు చేపట్టకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయడానికి సిద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు,సిఐటియు నాయకులు,బాలాజీ,సంపత్,తులసి,గోపాల్ రావు పాల్గొన్నారు.

## సీఎస్పీల ద్వారానే మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి



**టేకులపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:**

రాష్ట్రప్రభుత్వం ప్రతి గ్రామంలో మీసేవకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండగా , గ్రామాలలో ఇప్పటికేగత 15సంవత్సరాలుగా మీసేవకేంద్రాలను నడుపుతూ ప్రభుత్వ సర్వీసులను ప్రజలకు అందిస్తున్న సి ఎస్. పి ల ద్వారానే గ్రామాలలో మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో కొన్ని సంవత్సరాలుగా సీఎస్పీలు , ఈ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అనేక సేవలందిస్తున్నామని , కరోనా టైంలో అనేక సేవలు అందించామని ,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్, పిఎం కిసాన్, పిఎం జెజె, పిఎంజెవై, ఆరోగ్యశ్రీ సర్వీసులను గ్రామాలలో ప్రజలకు అందిస్తున్నామని, తమకే స్టేట్ సర్వీసులు ప్రొవైడ్ చేసి మీసేవకేంద్రాలను ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సీఎస్పీ కేంద్రాల యజమానులు రూమ్ రెంట్లు కట్టలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ ప్రజలకు సర్వీస్ అందిస్తున్నామని , ఇప్పుడు గ్రామాలలో మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేస్తే సీఎస్పీ కేంద్రాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డును పడాల్సి వస్తుందని వారన్నారు. సీఎస్పీ కేంద్రాలను గుర్తించి ప్రభుత్వం వారికి మీ సేవ కేంద్రాలు విఎల్ ఈ కేటాయించినట్లయితే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని, సీఎస్పీ సెంటర్లకే మీసేవ కేంద్రాల కేటాయించాలని ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎస్పిపి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వనమహోత్సవం

**టేకులపల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:**

భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు సోమవారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. బొమ్మనపల్లి హైస్కూల్ కాంప్లెక్స్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ ఎం .మంగీలాల్ ముఖ్య అతిధిగా పాల్గొని మొక్కలు నాటారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ ప్రభుత్వ పాఠశాల లో నిర్దేశించిన మొక్కలు నాటాలనీ, వాటి వివరాలు గూగుల్ షీట్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు. పాఠశాల హెచ్ ఎం. ఎం.జ్యోతిరాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ టీచర్ బి.రాధ, మాజీ విద్యా కమిటీ ఛైర్మన్ బి. వెంకటేష్ నాయుడు, సీఆర్పీ అబ్బయ్య, భవిత టీచర్ నీరజ, దిశ స్కిల్ ట్రైనీ టీచర్ శారద, సురేష్,సరోజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కెనాల్ నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయండి

**సీతారామ ప్రాజెక్టు పనులను అడ్డగించిన రైతాంగం.**

**సాగునీరు అందించాలని కోరుతూ తహసిల్దార్ కి వినతి పత్రం..**




*జూలురూపాడు, జులై 15, ప్రజాజ్యోతి*

జూలూరుపాడు మండలానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించాలని కోరుతూ సోమవారం వినోబా నగర్ గ్రామం వద్ద ప్రాజెక్టు పనులను మండలానికి చెందిన రైతాంగం అఖిల పక్ష రాజకీయ పార్టీలు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ మన ప్రక్క నుండి కాలువ పోతున్నప్పటికీ జూలూరుపాడు ప్రాంతానికి నీళ్లు ఇవ్వక పోవడం సరైనది కాదని, ఇది ప్రభుత్వం యొక్క ద్వంద నీతికి నిదర్శనమని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారాం ప్రాజెక్టు కాలవలు నిర్మించే క్రమంలో ఈ జిల్లాలో పాత డిజైన్ ప్రకారం నిర్మాణం చేసి నీళ్లు ఇవ్వాలని అఖిలపక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మొదటి దపాలోనే జిల్లాలో నీళ్లు ఇవ్వాలని, దానికి పిల్ల కాలువలు నిర్మించేందుకు నిధులను తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. జూలూరుపాడు మండలంలో దండాల చెరువు, శనగచెరువు, ఎర్ర చెరువు, కప్పలకుంట చెరువు, జమ్మికుంట చెరువులకు పిల్ల కాలువలు నిర్మాణాలు చేపట్టాలని ,చెరువులకు కుంటలకు నీరు అందించి మండలాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు . అదేవిధంగా కాకతీయుల కాలంలో నిర్మించిన పోలారం చెరువు గండి పూడ్చి పోలారం చెరువును రిజర్వాయర్గా నిర్మించి సీతారామ ప్రాజెక్టు నీళ్లను నింపి మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం నిధులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంతంలో నీళ్లు ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించేందుకు నిర్మిస్తున్నలింకు కెనాల్ నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా అఖిలపక్షం డిమాండ్ చేసింది. మా నీళ్లు మాకని తెలంగాణ పోరాటం చేసామని, నేడు తెలంగాణ లోనే పక్క జిల్లాకు నీళ్లు తరలించేందుకు ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రయత్నం చేయటం సరైనది కాదని అఖిలపక్షం ఆరోపించింది. ఏకపక్షంగా నీళ్లదోపిడికి ప్రభుత్వం పూనుకుంటే ఈ ప్రాంత రైతాంగం సరైన గుణపాఠం చెప్తుందని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎస్ కే ఉమర్ మియా, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు,సిపిఐ మండల కార్యదర్శి గుండెపెన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి బానోత్ ధర్మ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజి రమేష్,బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు, వివిధ పార్టీల నాయకులు రైతులు ఎస్కే చాంద్ పాషా, బానోత్ మధు, వల్లమల చంద్రరావు, లకావత్ శ్రీను, పొన్నగంటి వెంకటేశ్వర్లు, ఈశ్వర్, లింగాల వీరభద్రం, గార్లపాటి వెంకటి, గాదె కృష్ణయ్య, గడిదేశి కనక రత్నం, బానోత్ నాగేశ్వరావు కొండే వీరయ్య , బానోత్ రూప, నరసింహారావు, జర్పుల మల్య పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాటపై అవగాహన ర్యాలీ



*టేకులపల్లి, జులై15, ప్రజాజ్యోతి:*

మహిళా శివు సంక్షేమశాఖ మంత్రి ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమంపై అవగాహన కలిగి ఉండాలని టేకులపల్లి సీడీపీవో కె.ఎం. తార అన్నారు. సోమవారం టేకులపల్లి మండల కేంద్రంలో ఐసీడీఎస్ సిబ్బంది,సూపర్వైజర్ల ఆధ్వర్యంలో అమ్మమాట, అంగన్వాడి బాట ప్రోగ్రామ్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టేకులపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.ఎం తార, మాస్టర్ ట్రైనర్స్ పి.రమాదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడి బాట అనే ప్రోగ్రామ్ నేటి నుంచి ఐదు రోజుల పాటు 20వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ సెంటర్లో నిర్వహించాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో రెండున్నరసంవత్సరాలనుంచి మూడుసంవత్సరాలపిల్లలందరినీ అంగన్వాడీ సెంటర్లో నమోదు. చేసుకోవటం, అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు శాతం పెంచుటకు గ్రామంలో ఉన్న అందరికీ అంగన్వాడి కేంద్రంలో జరిగే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కెఎం తార, మాస్టర్ ట్రైనర్స్ పి.రమాదేవి, ఎం.నాగమణి, సూపర్వైజర్స్ అనురాధ, కే, సక్కుబాయి, లక్షి ,నిర్మల, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అమ్మ మాట - అంగన్వాడి బాట



*జూలురూపాడు, జులై 15, ప్రజాజ్యోతి*

మండల పరిధిలోన అన్ని గ్రామ పంచాయతీల్లో 'అమ్మ మాట – అంగన్వాడీ బాట' కార్యక్రమం స్థానిక చంద్రుగొండ ప్రాజెక్టు సెక్టార్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ మాట్లాడుతూ.. 2 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. దీనికి ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుభద్ర ,విజయలక్ష్మి , నీలా, లలిత, స్కూల్ టీచర్స్ రాంబాబు, సుభాషిని, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రాధాన్యతను ఇవ్వండి

**పరిసరాల పరిశుభ్రతను పాటించండి... వినాయకపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు రాందాస్**




*అశ్వారావుపేట, జూలై 15,ప్రజాజ్యోతి:*

దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతను ఇవ్వాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని వినాయకపురం ప్రాథమికఆరోగ్య కేంద్రం వైద్యులు రాందాస్ అన్నారు. వినాయక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కుడుములపాడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 35 మందిని పరీక్షించి అవసరమైన మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అలా ఉండటం వల్ల దోమలు పెరుగుతాయన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా ఉండాలన్నారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు కనిపిస్తే క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి పరీక్షించుకోవాలని అక్కడ అన్ని పరీక్షలు చేసి చికిత్సకు అవసరమైన మందులు కూడా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి అజ్మీరా వెంకటేశ్వరరావు, హెచ్ ఈ ఓ రాజు, హెచ్ ఎస్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ రవి ,ఏఎన్ఎం వెంకటలక్ష్మి ,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ లోని సమస్యలను పరిష్కరించాలి: సిపిఎం



*జూలురూపాడు, జులై 15, ప్రజాజ్యోతి*

గుండేపూడి గ్రామ పంచాయితీ లో ప్రజలు ఎదురుకొంటున్న సమస్యలను పరిష్కరించాలని గుండేపూడి పంచాయతీ కార్యదర్శి కి సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు ,ఈ సందర్బగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గుండేపూడి గ్రామపంచాయతీ లో సమస్యలు పేరుకుపోతున్నాయని ,వర్షా కాలం ప్రారంభం అయ్యాయి పారిశుధ్యం అక్కడే వేసిన గొంగళి అక్కడనే అన్న వున్నదని రోడ్డు కి ఇరువైపులా పిచ్చి మొక్కలు, వర్షపు నీరు నిల్వ వుండటం తోటి విషపురుగులు దోమలు చేరటం తో రోగలకు గురవుతున్నారు దీనితో విషజ్వరాలు డెంగు, మలేరియా, టైపాయిడ్, లాంటి రోగలకు గురవుతున్నారని అన్నారు అదేవిదంగా గ్రామంలో కోతులు, కుక్కలా బెడదా ఎక్కువగా వుండటం తో ప్రజలు, విద్యార్థులు బయటకు రావాలంటే భయబ్రాంతులకు గురవుతున్నారని అందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరారు, దోమల నియంత్రణ కు ఫాగ్గింగ్, బ్లీచింగ్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లమల్ల చందర్ రావు, భానోత్ మధు, సిపిఎం గ్రామ శాఖ సభ్యులు వల్లమల్ల దానయ్య, బోడ లక్ష్మ, జమ్మి యశ్వంత్, అనగంటి దాన మాయ్యా తదితరులు పాల్గొన్నారు

## ఎస్సై రాణా ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మీడియా మిత్రులు



*జూలురూపాడు, జులై 15, ప్రజాజ్యోతి*

జూలురూపాడు పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై బి రాణా ప్రతాప్ ను జూలురుపాడు మీడియా మిత్రులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన ఎస్సై రాణా ప్రతాప్ కి పుష్పగుచ్చం అందజేసి , శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సమాజంలో జరుగుచున్న అన్యాయ అక్రమాలు, పోలీస్ శాఖ యొక్క ప్రాముఖ్యత గురించి చర్చించారు. పోలీస్ శాఖ అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రజా జ్యోతి పాత్రికేయులు ఇడుపుల రాజు, సికే న్యూస్ వైరా నియోజకవర్గ పాత్రికేయులు బాదావత్ హతిరం నాయక్, ఎన్ 99 గోపి తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా పీర్లా ఊరేగింపు

*టేకులపల్లి, జులై 15, ప్రజాజ్యోతి:*

మండలంలో పీరీల సందడి మొదలైంది. న్యాయం, సత్యం, ధర్మం, మానవీయ విలువలు, ప్రజాస్వామ్య పరి రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మహ్మద్ ప్రవక్త మనవళ్లు హజ్రత్ ఇమ్మమ్ హసేన్, ఇమామ్ హుస్సేన్ల త్యాగానికి ప్రతీకగా మొహర్రం పండుగను జరుపుకుంటారు. మూడు తండా, బోడు, మద్రాస్ తండా తదితర గ్రామాలలో పిరిలు కొట్టం (ఆషీర్ ఖానా )లవద్ద అమరుల త్యాగ నిరతిని స్మరిస్తూ వారి జ్ఞాపకంగా పిరిలను ప్రతిష్ఠించారు. ప్రతి రోజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మూడు తండాకు చెందిన పిరితో భక్తులు మండల కేంద్రం లో ఊరేగింపు నిర్వహించారు. పలువురు పిరిలకు ఎదురు వెళ్లి ఆశీర్వాదాలు పొందారు.



## అంగన్వాడి పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ సిలబస్

### ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అమ్మమాట – అంగన్వాడి బాట ప్రత్యేక కార్యక్రమం... సిడిపిఓ రోజారాణి



*అశ్వారావుపేట, జూలై 15, ప్రజాజ్యోతి:*

రెండున్నర ఏళ్లు దాటిన చిన్నారులను గుర్తించి అంగన్వాడి పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ సిలబస్‌ను సిద్ధం చేసి వారిని పాఠశాలల్లో చేర్పించేందుకు ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు అమ్మమాట – అంగన్వాడి బాట పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ రోజారాణి తెలిపారు. సోమవారం జమ్మిగూడెం సెక్టార్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన సిడిపిఓ రోజారాణి, అంగన్వాడి సిబ్బంది చిన్నారులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలకు కొత్త పాఠ్యప్రణాళిక ద్వారా పిల్లలకు ఆట, పాట, కథ, స్వేచ్ఛ ద్వారా సులభతరమైన విద్యను అంగన్వాడి కేంద్రలలో 3 నుంచి 5 సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి, నైతిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి వికసించే విధంగా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే బోధనా పద్ధతిని ప్రభుత్వం రూపొందించిందన్నారు. సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వరలక్ష్మి పద్మావతి అంగన్వాడి టీచర్ డి నరసమ్మ ,పిల్లలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే భాధ్యత సంబతిధిత ఉపాధ్యాయులదే: డేవిడ్ రాజ్



*భద్రాచలం, జులై 15, ప్రజాజ్యోతి:*

వాతావరణం మార్పు మరియు వర్షాకాలం నడుస్తున్నందున ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు వైరల్ ఫీవర్ వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత ఉపాధ్యాయులపై ఉందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనులపై వెళ్లి అందుబాటులో లేనందున, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్లో భూసమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు మోటారు బోరు ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీపై రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, ప్రభుత్వం ప్రవేట్ రంగాలలో స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణాలు ఇప్పించుట కొరకు, మరియు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, మరియు గురుకులాలలో సీట్లు ఇప్పించుట కొరకు, ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నరని ఆయన అన్నారు. గిరిజన దర్బార్లో సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి విడుతలవారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, యస్డీసీ ట్రైబల్ వెల్ఫేర్ రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ సి ఎం ఓ రమణయ్య, ఉద్యానవనాధికారి అశోక్, కొండరెడ్ల అధికారి నరేష్, ఏపీవో పవర్ మునీర్ పాషా, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, ఏడి అగ్రికల్చర్ భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, మేనేజర్ ఆదినారాయణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ ,హెచ్ ఈ ఓ దుర్గయ్య, సిబ్బంది సుగుణ, వరలక్ష్మి, సులోచన ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ విద్యాచందన**

*కొత్తగూడెం, జులై 15, ప్రజాజ్యోతి*



సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి గన్యాతో కలిసి అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి, జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ఆమె దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని**

కొసగాని శంకర్ తండ్రి రంగయ్య 104 డ్రైవర్ కామేపల్లి గ్రామం మరియు మండలం తాను 16 సంవత్సరాల నుండి ఎటువంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వహిస్తున్నానని, 2022లో 1. 80 కోట్ల బడ్జెట్ ఉంచుకొని జీతం వేయనందుకు అప్పటి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినందుకు తనను అకారణంగా 2023 జనవరి, ఫిబ్రవరి జీతం ఇవ్వకుండా మార్చి 4వ తారీఖున ఉద్యోగం నుండి తొలగించినారని, ఆనాడు నుండి సోమవారం. వరకు ప్రతి ఒక్క ఉన్నతాధికారికి తన సమస్యను వివరిస్తున్నానని, తాను జీవన ఉపాధి కోల్పోయి ఆకలితో అలమటిస్తున్నామని, మానవతా దృక్పథంతో తన ఉద్యోగం తిరిగి ఇప్పించగలరని కోరిన దరఖాస్తును, జిల్లా వైద్య శాఖ అధికారికి అందజేశారు.

తన భర్త మరణాంతరం తన కొడుకు ఎస్కే మహబూబ్ తన ఆస్తులని లాక్కొని తన బాగోగు లు చూడకుండా తనకు యాచ క వృత్తి వైపు పంపారని, తన భర్త నుండి వచ్చిన ఐదు లక్షల రూపాయలు, ఇంటి స్థలము కూడా అమ్ముకున్నారని, ప్రస్తుతం ఉంటున్న ఇంటిలో నన్ను ఉండనివ్వకుండా వెళ్ళగొట్టాలని చూస్తున్నారు అని, తన బంగారు మరియు వెండి నగలను తన కోడలు ఎస్‌కే బీబీ తీసుకుందని, తనను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నారని, దయతో తన కొడుకుల నుండి రక్షణ కల్పించాలని కూలిన దరఖాస్తును ఆర్డీవో కొత్తగూడెంకు తగు చర్య నిమిత్తం పంపనైనది.

తాళ్ళ గుమ్మూరు పంచాయతీ బూర్గంపాడు మండలం గ్రామ పెద్దలు మరియు ఒకటో వార్డు కుటుంబాలు తమ గ్రామ పరిధిలో 15 అడుగుల వెడల్పు 76 అడుగుల పొడవు గల దారిని గ్రామానికి చెందిన రాజాని నాగేశ్వరరావు ఆక్రమించుకున్నాడని, దాని వల్ల గ్రామంలో 30 కుటుంబాల వారికి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, ఆ దారికి శాసనసభ్యుల నిధుల నుండి రోడ్డు మంజూరు అయిందని,అట్టి రోడ్డు వేయకుండా రాజాని నాగేశ్వరరావు అడ్డుపడుతున్నాడని, తాను ఎస్టి కులానికి చెందిన వాడినని, తమపై ఎస్సీ ఆక్ట్ కింద కేసులు నమోదు చేస్తానని బెదిరిస్తున్నాడని, తమకు న్యాయం కలిగించి గ్రామానికి అవసరమైన రోడ్డు వేసే చర్యలు చేయాలని కోరిన దరఖాస్తును సహాయ పంచాయతీ అధికారి మరియు రెవెన్యూ అధికారులను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందని పంపినారు.

శీలం లక్ష్మయ్య తండ్రి బుచ్చయ్య జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామం శ్రీమతి బుక్య భారతి భర్త పేరు మనీ వారి వద్ద నుండి నాలుగు గదుల ఆర్సీసీ స్లాబ్ గృహము 38 లక్షలకు కొనుగోలు చేసినానని, గ్రామస్తులు సాక్షులు ఉన్నారని, వారి సమక్షంలో భార్యాభర్తలకు డబ్బులు ఇవ్వడం జరిగిందని, రెవెన్యూ రికార్డులలో మా పేరు మార్చుకునేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపినారు. మేము గ్రామపంచాయతీ రికార్డులు ఇంటి పేరు మార్పిడికి దరఖాస్తు చేయగా మా దరఖాస్తును తిరస్కరించినారు. ఆ ఇల్లు గోడవలలో ఉందని అభ్యంతరం తెలిపారు. తమకు న్యాయం చేయగలరని కోరిన దరఖాస్తును జిల్లా పం కే మధురమ్మ భద్రాచలం గ్రామపంచాయతీ నిరుపేద గిరిజనురాలు, భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టి కోయ కులం చెందినవారు గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దరఖాస్తు చేసు కొనగా, మంజూరు అయినవని, వాటి యొక్క జాబితాను గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో గ్రామసభ ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా రొటరీ క్లబ్ ప్రమాణోత్సవ వేడుక

*భద్రాచలం, జూలై 14, ప్రజా జ్యోతి*



రొటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక భద్రాచలంలోని జూనియర్ కాలేజ్ సెంటర్లో గల గుప్తా కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం ఎం ఎల్ ఏ డాక్టర్ శ్రీ తెల్లం వెంకటరావు గారు ఇన్స్టాలేషన్ ఆఫీసర్గా రొటరీ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ మల్లాది వాసుదేవరావు గారు గెస్ట్ ఆఫ్ హానర్ రోటరీ డిప్యూటీ గవర్నర్ శ్రీ సాంబశివరావు గారు ఇన్స్టాలేషన్ ఆఫీసర్గా పాస్ట్ ప్రెసిడెంటు శ్రీ పలివెల భూషణ్ రావు గారు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా శ్రీ దారా బాలాజీ రావు, కార్యదర్శిగా నూకల విద్యాసాగర్ ట్రెజరర్గా వందవాసు శ్రీనివాసరావు గార్లచే రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శ్రీ మల్లాది వాసుదేవరావు గారు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు ప్రకటించబడ్డాయి. కార్యక్రమంలో ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీమతి శ్రీ మహాలక్ష్మి గారు నూతన అధ్యక్షుడు శ్రీ దారా బాలాజీ రావు గారికి బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా పూర్వ కార్యదర్శి నూతన కార్యదర్శికి చార్టర్ మరియూ బైలాస్ అందచేసారు.. అదేవిధంగా పాత కోశాధికారి నూతన కోశాధికారి గారికి ఆడిట్ చేసిన క్లబ్ అకౌంట్స్ అందచేయడం జరిగినది. నూతన సభ్యులుగా శ్రీ పచ్చినీలం బాల శ్రీ కృష్ణ మహేంద్ర , తోటమల్ల బాలయోగి, డాక్టర్ శ్రీ సంతోష్, కొండవీటి సందీప్ గారు , పోకాల మోహన్ కృష్ణ గారు, మారం వెంకటేశ్వర రెడ్డి గారు, కొదమూరు రామకృష్ణారావు గారు, శేషు కుమార్ గార్లతో అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్ రావు గారు ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా క్లబ్ ప్రెసిడెంట్ ఎలక్ట్ పలివెల రవికుమార్ ఫాస్ట్ ప్రెసిడెంట్స్ మోతుకూరి వీరయ్య గారు వాసిరెడ్డి అజయ్ కుమార్ గారు యశోదా రామచందర్ రావు గారు రాజా రెడ్డి గారు ,బ్రహ్మారెడ్డి గారు సుధాకర్ రెడ్డి గారు మధుసూదన్ రావు గారు ప్రెసిడెంట్ నామ్ ని షేక్ అజీమ్ గారు వైస్ ప్రెసిడెంట్ విష్ణుమొలకల వరలక్ష్మి గారు క్లబ్ సభ్యులు, అతిథులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నూతన కార్యవర్గము ధన్యవాదాలు తెలపడం జరిగినది.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకను ప్రభుత్వాలు అధికారికంగా జరపాలి

*దుమ్ముగూడెం, జూలై 15, ప్రజా జ్యోతి*



సోమవారం నాడు దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం మండల ఆఫీస్ పరిధిలో ఆదివాసి సంఘాల కార్యచరణ వేదిక ఆధ్వర్యంలో కుంజా శ్రీనివాస్ గారి అధ్యక్షతనలో ఏర్పాటు అయిన సమావేశంలో ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఆదివాసిల దినోత్సవ కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయని ఆదివాసి హక్కులను చట్టాలను కాలరాస్తున్నాయని మండిపడ్డారు అదేవిధంగా ఆదివాసి చట్టాలు హక్కులు సంవత్స సంవత్సరాలకి కనుమరుగు అవుతున్న తరుణం కనిపిస్తా ఉన్నది కనుక ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ఆదివాసి చట్టాలను హక్కులను బలంగా బలపరిచే విధంగా ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూమి సమస్యలను పరిష్కారం చేయాలని ప్రభుత్వాలకు గుర్తు చేసే విధంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఐక్యవేదికతో ఐక్యమై భారీగా ఈ ఒక్క దినోత్సవ వేడుక సందర్భంగా మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుక సందర్భంగా ప్రభుత్వాలకు ఐక్యత తో చాటి చెప్పాలని దినోత్సవ వేడుకను ఘనంగా జరుపుకోవాలని ఆదివాసి ప్రజానీకానికి పిలుపునిచ్చారు ఈ యొక్క సమావేశాన్ని మరియు ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్య చరణ కార్యక్రమం విషయంపై రెండవ దఫా పూర్తి కార్యచరణ సమావేశం ఈనెల 20వ తారీఖున నడికుడి వి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో అన్ని రాజకీయ పార్టీ ఆదివాసి నాయకులతో మరియు ఆదివాసి సంఘాల నాయకులతో అన్ని ఆదివాసి సంఘాల ఉద్యోగస్తుల నాయకులతో ప్రపంచ ఆదివాసి దినోత్సవం 9న జరిగే కార్యచరణ ప్రణాళికపై ఇట్టి విషయంపై చర్చించుటకు ఈనెల శనివారం నాడు సమావేశం ఏర్పాటు చేసుకొనుటకు నిర్ణయం అయినది అందరు పాల్గొనాలని పిలుపును ఇవ్వడమైనది ఈరోజు సమావేశానికి పాల్గొన్న ఆదివాసి నాయకులు కొమరం దామోదర్ రావు కనితి రాముడు సొందె మల్లు దొరరేసు ఆదినారాయణమూర్తి తెల్లం హరికృష్ణ తునికి కామేష్ రావు కారం గోపాల్ బొర్రయ్య నూప సీతయ్య మురళి వీర్రాజు ఎంపీపీ రేసు లక్ష్మి ఆదివాసి నాయకురాలు వాగే రాజేశ్వరి మిడియం జయ తదితరులు.

# అంగన్వాడీల ఆగ్రహం

**సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే కార్యాలయం ముందు ధర్నా**

**భారీగా తరలి వచ్చిన అంగన్వాడి కార్యకర్తలు**

**వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కొనసాగిన ధర్నా..**






*భద్రాచలం, జూలై 15, ప్రజాజ్యోతి*

అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు క్యాంపు కార్యాలయాన్ని భద్రాచలం నియోజకవర్గం అంగన్వాడి టీచర్లు హెల్పర్లు సోమవారం నాడు ధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటలకే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చేరుకొని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు జిలకర పద్మ మాట్లాడుతూ జీవో నెంబర్ 10 ని వెంటనే రద్దు చేయాలని అంగనవాడి కార్యకర్తలను బలవంతపు పదవి విరమణ ఆపివేయాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలకు సగం జీతం పెన్షన్ రూపంలో అందించాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తలు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న పెండింగ్ బిల్లుల సమస్యను వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుల భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ముందు నిరసన ధర్నా కార్యక్రమాలను చేపడుతున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన శిబిరాల వద్దకు వచ్చి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారని ఆరోపించారు. అంగనవాడిలతో పెట్టుకుంటే గత ప్రభుత్వాలకి పట్టిన గతే రేవంత్ ప్రభుత్వాన్ని కూడా పడు తుం దని హెచ్చరించారు. అంగనవాడి ల సమస్యలు పరిష్కరించే అంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని తేల్చి చెప్పారు.

**సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా: ఎమ్మెల్యే తెల్లం హామీ**

అంగనవాడి ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు వెంకటరావు హుటాహుటిన క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకొని అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు అనంతరం అంగన్వాడి సమస్యలపై ఈనెల 24 నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సంబంధించిన కమిషనర్ శిశు సంక్షేమ శాఖ మంత్రి కి ఉత్తరాలు రాసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో ఒక్కొక్క సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కరిస్తూ వస్తున్నారని అంగనవాడి సమస్యను కూడా ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని కచ్చితంగా అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు హామీ ఇచ్చి నిరసనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీ నర్ ఎంపీ నర్సారెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం స్వామి, ఎర్రంశెట్టి వెంకటరామారావు, బండారు శరత్ బాబు, అప్పారి రాము, చుక్కా మాధవరావు, నాగరాజు, లక్ష్మణ్, అజయ్ కుమార్, అంగన్వాడి కార్యకర్తలు నాగశీల సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

**రేషన్ బియ్యం, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం: ఎస్సై రాణా ప్రతాప్**



*జూలూరుపాడు, జులై 15, ప్రజాజ్యోతి*

డ్యూటీలో బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాణా ప్రతాప్ మండలంలో తనదైన ముద్ర వేసుకుంటూ ఉన్నారు. నేరగాళ్ల భరతం పడుతూ ,గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నారు .తన మొదటి రోజే బేతాళ పాడు గ్రామంలో అక్రమంగా నిలువ చేసిన రేషన్ బియ్యాన్ని ఎస్సై రాణా ప్రతాప్ పట్టుకున్నారు . బేతాళ పాడు లో నివాసం ఉంటున్న కూరాకుల గోపయ్య, రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసేడు, విశ్వాసనియ సమాచారం మేరకు దాడి చేసి ఏడు క్వింటాల రేషన్ బియ్యం పట్టుకుని గోపి కేసు నమోదు చేశారు, అనంతరం మండల కేంద్రంలోని దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు, ఈ తనిఖీలలో రెండు వేరువేరు దుకాణాల వద్ద నుండి సుమారు 12,500 విలువగల గుట్కా ప్యాకెట్లను స్వాధీన పరుచుకొని జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు, అనంతరం షాపు యజమానులైన మిట్టపల్లి మణికంఠ, భానోత్ ప్రసాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమాలకు పాల్పడ్డారని తెలిస్తే సహించాను , గుట్కా మట్కా జూదం పేకాట ఆడే వారిపై ప్రత్యేక దృష్టి పెడతానని , ఎవరైనా అక్రమా వ్యాపారాలు చేసిన చట్ట వ్యతిరేక పనులు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు .ఎస్సై రాణా ప్రతాప్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ దయానంద్, శ్రీనివాస్ , కానిస్టేబుల్స్, రామకృష్ణ, కుటుంబరావు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెం ప్రాజెక్టు పై వినతి పత్రం సమర్పించిన గుమ్మడి

*భద్రాచలం, జూలై 15, ప్రజా జ్యోతి*



గోదావరి నది జలాలపై నిర్మించే ఎత్తిపోతల దుమ్ములగూడెం ప్రాజెక్టును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం 2005 సం.లో ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ల పేర్లతో శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు మరల మాజీ ముఖ్యమంత్రి కే.సి.ఆర్ గారు దానిని సీతారం ప్రాజెక్టు గా నామకరణం చేసి రోళ్లపాడు చెరువు వద్ద శంకుస్థాపన చేసారు. మొదట ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రారంభించారు.

కాని పాలకులు స్వార్థపూరిత ఆలోచనలతో ప్రాజెక్టు డిజైన్లను మార్పులు చేస్తు ఏజెన్సీ ప్రాంతనికి చుక్కనీరు రాకుండా చేస్తున్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఉన్న డిజైన్ వల్ల మొదటి దశలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల పరిధిలోని 26 మండలాలకు నీరు అందుతుందని తారువాత ధశలో మిగిత ప్రాంతలకు విస్తరింపజేస్తమని అందులో 16 ఏజెన్సీ ప్రాంత మండలాలు ఉనప్పటికీ మైదాన ప్రాంత 10 మండలాల ఆయకట్టులో సగం కూడా ఉండదు. సీతారాం ప్రాజెక్టు కింద పేర్కొన్న ఆయకట్టలో మూడింట రెండువంతులు పాత ఆయకట్ట స్థితికరణకే కెటాయించారు మొత్తం 674,387 ఎకరాల సాగు ప్రతిపాదనతో డిజైన్ చేసిన ఈ ప్రాజెక్టు ఆయకట్టలో 4,60,000 ఎకరాలు ప్రస్తుత ఖమ్మం జిల్లా పరిధిలోనివే మిగత 3,14,387 ఎకరాలు పాత ఆయకట్ట స్తిరీకరణ కోసమే డిజైన్ చేశారు క్రమక్రమంగా మారుతూ వస్తున్న డిజైన్లపై అనేక అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నప్పటికి పాలకులు ఏమి పట్టించుకోకుండా తాఫిగా పనులు నడిపిస్తూ ఏజెన్సీ ప్రాంత రైతులకు తీరని ద్రోహం చేస్తున్నారు. ఏజెన్సీ తలాపున ప్రవహించే గోదావరి నది జలాల పై నిర్మించే సీతారాం ప్రాజెక్టు కాలువలవల్ల పుంపు హౌసులు సంపుల వల్ల ఏజెన్సీ ప్రాంత రైతాంగం భూములను నష్టపోతున్నారు. ప్రభుత్వము చట్టాలు ప్రాజెక్టుల కింద నష్టపోతున్న వారిని ప్రథమ లబ్దిదారులుగా గుర్తించాలని చెబుతున్నా పాలకులు దానిని పెడచెవిన పెడుతున్నారు. గోదావరి నది జాలాలను కృష్ణానది ఆయకట్ట గ్యారెంటీ కోసం తీసుకెళ్ళడం కంటే ముందు ఇల్లందు నియోకవర్గ ప్రాంతనికి సాగునీరు అవసరాలు తీర్చాలని ఆ తరువాతే బయటి ప్రాంతాలకి తీసుకెళ్ళాలని ఏజెన్సీ రైతాంగం ప్రతిఘటిటిస్తుంది. ఇకనైనా ప్రజా ప్రతినిధులు నోరు విప్పాలని ముందుగా జిల్లా మంత్రివర్యులకు ఎమ్మెల్యేలకు ఏజెన్సీ ప్రాంత సాగునీరుకోసం గోదావరి జలాల సాదన కమిటి ద్వారా విన్నవించుకొనుచున్నాము. కనుక తమరు పై విషయాలను నపరిశీలించి గోదావరి జలాలు ఏ ఒక్కరి సొత్తు కాదని అందరికీ అందేలా చూడాల్సిన బాద్యత ప్రజా ప్రతినిదులగా తమరి పైన ఉందని ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టు డిజైన్ వల్ల ఇల్లందు నియోజకవర్గానికి చుక్క సాగునీరుపారదని దీనిపై పుణరాలోచన చేసి డిజైన్ మార్పు ద్వారా ఏజెన్సీ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుకుంటున్నాము.

# మొక్కలు పెంచే బాధ్యత ప్రతి ఒక్కరిది



*ఆళ్ళపల్లి, జులై 15, ప్రజాజ్యోతి:*

ఎంపీ ఓ ఇన్చార్జి ఎంపీడీవో అయినటువంటి బి శ్రీనివాస్ రావు.రాయపాడు అనంతొగు ఆళ్లపల్లి పాతూరు రాఘవపురం మర్కోడు. నడిమి గూడెం గ్రామ పంచాయతీలను సందర్శించి .మొక్కలు నాటే కార్యక్రమం. దేశవ్యాప్తంగా అడవులు అంతరించిపోతున్న సందర్భంలో ప్రభుత్వ ఆదేశానుసారం మామూలు మొక్కలతో పాటుగా. ఔషధ గుణాలు కలిగినటువంటి తులసి రణపాల ఉసిరి చింత వెలగ వేప రాగి జువి నేరేడు కలబంద వివిధ రకాల పుష్పాలు కరివేపాకు కబంధ నేల ఉసిరి వీటితోపాటు పళ్ళ మొక్కలు నాట్లం జరిగిందన్నారు . ఆయా పాఠశాలలో ఉన్నటువంటి మొక్కలను ఆ గ్రామ ప్రజలందరూ కాపాడుకోవాలని భావితరాలకు ఆక్సిజన్ అందాలంటే వివిధ వ్యాధులనుండి రక్షణ పొందాలంటే ప్రతి గృహం లో కూడా ఈ మొక్కలు నాటుకోవాలని సూచించారు అంతే కాకుండా ఈ మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమం. మాకు సంతోషాన్ని ఇచ్చిందని అలాగే ప్రతి ఇంట్లో ప్రతి వాడలో కనీసం ప్రతి ఒక్కరు నాలుగైదు మొక్కలు నాటాలని ఆ మొక్కలు నాటడం కాదు రక్షించాలని కోరినారు. ఇప్పటికే మనం చూస్తున్నాం గాలి వెలుతురు లేక వేసవిలో సరైన గాలి ఆక్సిజన్ అంతగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ మొక్కలు అధికంగా లేనందువలన వాతావరణంలో మార్పులు రావడం జరుగుతుందన్నారు ప్రభుత్వ కృషితోపాటు. ప్రజల భాగస్వామ్యం ఎంత అవసరమని ప్రతి ఒక్కరూ శుభకార్యాల సమయంలో మొక్కలు నాటడం వల్ల ఎంతో ఉపయోగపడతాయని ఈ అంశాన్ని ప్రతి ఒక్కరు ఆలోచించి. మొక్కలు నాటే మహోత్తర కార్యక్రమం యజ్ఞంలో అందరూ భాగస్వాములు అవుతారని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్సులు ఫణీంద్ర కుమార్ సతీష్ , ప్రవీణ్, అన్వేష్ రమేష్ వెంకటేశ్వర్లు నాగరాజు జబ్బర్ త్రివేణి విజయ్ కుమారి. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనాల ప్రకారమే బదిలీలు

*భద్రాచలం, జూలై 15, ప్రజా జ్యోతి*



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేయుచున్న జూనియర్ అసిస్టెంట్లు, నాలుగో తరగతి సిబ్బందికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీలు చేయడం జరిగిందని ఆర్ సి ఓ గురుకులం ఖమ్మం రీజియన్ వెంకటేశ్వరరాజు అన్నారు. సోమవారం నాడు పిఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు కమిటీ సభ్యుల సమక్షంలో గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేయుచున్న జూనియర్ అసిస్టెంట్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, మల్టీ పర్పస్ వర్కర్, కిచెన్ సహాయకులకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 శాతం సిబ్బందికి బదిలీలు చేయవలసి ఉండగా 26 మందిని బదిలీ చేశామని, అందులో జూనియర్ అసిస్టెంట్ లు 05, ల్యాబ్ అసిస్టెంట్లు 07, కార్యాలయం సహాయకులు, 05, మల్టీపర్పస్ వర్కర్లు 07, కిచెన్ సహాయకులు 02, కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేశామని ఆయన అన్నారు. ఈ బదిలీల ప్రక్రియ ఎటువంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఏవో నరేందర్, పర్యవేక్షకుడు కృష్ణార్జున, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, గురుకులం సిబ్బంది చంటి, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.